# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 21, ఆగస్టు 2026


# ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



జిల్లాలో 2026 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి చెన్నూరి కిష్టయ్యలతో కలిసి పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, తూనికలు కొలతలు, సెర్ప్ శాఖల అధికారులతో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో 23,934 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఇందుకుగాను ధాన్యం కొనుగోలు కొరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటి నుండే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఎత్తు ప్రాంతాలలో ఉండి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా స్థలాలను గుర్తించాలని, గోనె సంచుల లభ్యత, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, టార్పాలిన్ కవర్లు అవసరం ఉన్న మేరకు ప్రభుత్వానికి ఇండెంట్ సమర్పించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, జిల్లా మేనేజర్ రజిత, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సహాయ పౌర సరఫరాల అధికారి సాదిక్ హుస్సేన్, ఐకెపి, సహకార, తూనికల కొలతల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జీవో నెం. 97ను రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట

# సాంకేతికతను విద్యార్థులు సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి

**✪ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

విద్యార్థులు సైన్స్ ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ అంశాలను సృజనాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సైన్స్ డ్రామా వంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, కృత్రిమ మిగతా 2లో..

# పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సచివాలయ ముట్టడి: విద్యార్థి సంఘాల హెచ్చరిక

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థులు భారీ శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు ఏఐఎస్‌బి, పీడీఎస్‌యు, యూఎస్‌ఎఫ్‌ఐ, ఎన్‌ఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ పరిపాలనాధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి కార్యక్రమం, జీవో నెం. 97 వల్ల డిప్లొమా పూర్తి చేసి బీటెక్ చేరాలనుకునే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా చదివిన విద్యార్థులు తిరిగి ఇంటర్మీడియట్ చేయాల్సి రావడం వల్ల వారి మూడేళ్ల విలువైన విద్యాకాలం వృథా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్లొమా కోర్సులను ఐటీఐ, ఏటీసీలతో అనుసంధానించడం వల్ల పాలిటెక్నిక్ విద్యకున్న ప్రత్యేకత దెబ్బతింటుందన్నారు. సాంకేతిక విద్యా మండలి స్వయంప్రతిపత్తిని

మిగతా 2లో..




# నాన్ మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్యలతో కలిసి జూన్ మీటింగ్ ద్వారా తహసిల్దార్లు, సూపర్వైజర్లతో నాన్ మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు, అనుమలిస్ జాబితాలో గల ఓటర్ల వ్యత్యాసాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు జిల్లాలో 20929 మంది ఉన్నారని, వారందరికీ నిర్ణీత గడువులోగా నోటీసులు అందించి వారి నుండి ఎన్నికల సంఘం పేర్కొన్న ఆధారాలను స్వీకరించాలని తెలిపారు. నోటీసులను ముందుగానే అందించి కొంత గడువు ఇవ్వాలని, అక్టోబర్ 5వ తేదీలోగా నాన్ మ్యాపింగ్ ఓటర్ల హియరింగ్ పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లలో పేరు, తండ్రి పేరు, వయసు వంటి వ్యత్యాసాలను బూత్ స్థాయి అధికారుల లాగిన్, తహసిల్దార్ లాగిన్‌లలో విచారించి మిగతా 2లో..

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

**❈ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్‌లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా మిగతా 2లో..

## ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ-పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్థమెటిక్ అండ్ రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్‌లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి యాకయ్య, కరీంనగర్‌లోని కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి. రమేష్, బి.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ అండ్ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్.సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్, జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్‌లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి, పాలిటీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్‌లోని శ్రీ సైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు హైదరాబాద్ లోని హెచ్.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి రాజులను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. 8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం. 97ను రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

కాపాడాలని, డిప్లొమా విద్యార్థుల ఉన్నత విద్యావకాశాలను యథావిధిగా కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి జీవో నెం. 97ను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులను కలుపుకుని హైదరాబాద్‌లోని సచివాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. విద్యా రంగంలో మార్పులు చేసే ముందు నిపుణులు, విద్యార్థి సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షుడు ఢీకొండ జతిన్ గౌడ్, జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి డి. శ్రీకాంత్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రాంప్రసాద్, నాయకులు సికిందర్, కార్తిక్, ఈశ్వర్, విద్యార్థినులు సాధన, అక్షిత, విద్యార్థులు అచల్, మోహిన్ ఖాన్‌తో పాటు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నాన్ మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చిన్నచిన్న వ్యత్యాసాలను సవరించవచ్చని, తద్వారా అనమలిస్ జాబితాలో గల ఓటర్లను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను విద్యార్థులు సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తదితర సమకాలీన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలను అభినందనీయమని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బృందం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల నుండి 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరిలో హైమాస్ లైట్స్ ప్రారంభం

కెరమెరి, ఆగస్టు 20 ప్రభాత వార్త:

గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను గురువారం సర్పంచ్ పెందోర్ ఆనందరావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామపంచాయతీకి 8 లైట్లు మంజూరయ్యాయని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లతో పరిసరాల ప్రాంతాలు ప్రకాశవంతమైన వెలుగులు నిండుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ఈ హైమాస్ లైట్ల ఏర్పాటు ఒక మంచి పరిణామం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మీ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధికి కృషి చేస్తామని, త్వరలో మరి కొన్ని ప్రాంతాల్లో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం, ఉప సర్పంచులు శ్రీకాంత్, రిజ్వాన్, నాయకులు కంబాల వినేష్, సెండె నారాయణ, మున్నా, ముజీబ్, రాంచందర్, పెందోర్ శ్రీనివాస్, సలీమ్, ప్రకాష్, మండోర్ మోతీరాం, దత్తు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అవసరం

**- తిర్యాని ఎంఈఓ అంజయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ అంజయ్య

తిర్యాని, ఆగస్టు 20, ప్రభావార్త;

విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన బోధన అవసరమని ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించాలని తిర్యాని జెడ్పి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తిర్యాని మండల విద్యాధికారి కె అంజయ్య పేర్కొన్నారు. గురువారం తిర్యాని జెడ్పి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాల మెరుగుదల, తరగతి గదిలో బోధనా పద్ధతులు, విద్యా కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులలో మౌలిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనలో అవసరమైన మార్పులు చేపట్టాలని సమావేశంలో చర్చించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు విద్యార్థులకు బోధన విధానం, పాఠశాలల్లో నిర్వహించే రికార్డులు తదితర అంశాలను వివరించారు. అలాగే ఉపాధ్యాయులు తమ అనుభవాలను, బోధనలో ఎదురవుతున్న సమస్యలను పరస్పరం పంచుకున్నారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంపొందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ ప్రశాంత్ కుమార్, రవి, సాయికిరణ్, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఐఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వేమనపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నీల్వాయి ఎస్సై జి. నాగరాజు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ భద్రత, ప్రవర్తనా క్రమశిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఇతరులకు వెల్లడించకూడదని సూచించారు. సోషల్ మీడియాను వినియోగించే సమయంలో పరిమితులు పాటిస్తూ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను విద్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. మానసిక ప్రశాంతత, మంచి ప్రవర్తనకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి.. విలువలతో ఎదగాలి

**- విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు చరమగీతం**

**పాడాలి: బ్రహ్మకుమారీల పిలుపు**

మందమర్రి, ఆగస్టు 20 ప్రభాతవార్త




వ్యసనముక్త భారత్ - వికసిత భారత్ లక్ష్యంతో బ్రహ్మకుమారి బెల్లంపల్లి ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్, కళ్యాణిఖనిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే పద్మ, బీకే నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలు, చెడు అలవాట్లు, మొబైల్ దుర్వినియోగం, కోపం, అబద్ధాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యసనం అంటే మద్యం, సిగరెట్, డ్రగ్స్ మాత్రమే కాదని, ఏదైనా చెడు అలవాటుకు బానిస కావడమేనని వివరించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలు పెంపొందించేందుకు రాజయోగ మెడిటేషన్ ఉపయోగకరమని తెలిపారు. పరీక్షల సమయంలో భయాందోళనలకు గురికాకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబాల్లో ప్రేమ, ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం, మంచి విలువలను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు మత్తుపదార్థాలు, అన్ని రకాల వ్యసనాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తూ వ్యసనరహిత, ఆరోగ్యవంతమైన వికసిత భారత నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ పురుషోత్తం, పీఆర్‌టీ దయాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మాలి సంఘం భవనానికి స్థలం కేటాయించాలి**

**- మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండు గురి శ్యామ్‌రావు**

వాంకిడి, ఆగస్టు 20, ప్రభాతవార్త :

మాలి కులస్థుల సమస్యలు, హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని మాలి సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని మాలి సంఘం భవనంలో గురువారం రాష్ట్ర స్థాయి మాలి సంఘం నాయకులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండు గురి శ్యామ్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రంలోని ప్రతి మాలి కులస్థుడు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాలి కులస్థుల కోసం మాలి సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని నాయకులు కోరారు. ప్రతి జిల్లాలోనూ మాలి సంఘం భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాలి కులస్థుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురునులే నారాయణ, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు గురునులే మేంగాజీ, జిల్లా అధ్యక్షుడు చెండే వాసుదేవ్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌతూరి గోపాల్, వాంకిడి మండల గౌరవ అధ్యక్షుడు వడై గొరయ్య, మండల అధ్యక్షుడు వడే బాబురావు, ప్రధాన కార్యదర్శి వడై జ్యోతిబా, ఉపాధ్యక్షుడు బండారి దివాకర్, ఆదే బాబురావుతో పాటు మాలి సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## జన్నారంలో పేకాట స్థావరంపై దాడి

**ఐదుగురి అరెస్ట్.. ఒకరు పరారీ**

జన్నారం, ఆగస్టు 20, ప్రభాతవార్త



జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సేవదాస్ నగర్ చర్చి సమీపంలో బుధవారం అర్ధరాత్రి ఆరుగురు వ్యక్తులు పేక ముక్కలతో డబ్బులు పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ కు సమాచారం అందగా, సమాచారం మేరకు ఎస్సై ఉదయ్ కిరణ్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకోగా అందులో నుండి ఒకరు పారిపోయారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిలో కుంట రాములు, జాదవ్ నూర్ సింగ్, జాడీ ప్రదీప్ కుమార్, దుర్గం అనిల్, ఎండి తబ్రేజ్‌లు ఉండగా బోదాసు నరసింహా అనే వ్యక్తి తప్పించుకొని పారిపోయినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు వీరి వద్దనుండి నగదు రూపాయలు 2360, పేక ముక్కలు, మొబైల్ ఫోన్లు మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### - విద్యా భారతి విద్యాసంస్థల డైరెక్టర్ సురభి శరత్ కుమార్






**తాండూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఈసీ మెంబర్, తాండూర్ తాండూర్ మండల కేంద్రం లోని విద్యా భారతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ డిమాండ్ చేశారు. విద్యా భారతి పాఠశాల ఆవరణలో గురువారం ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాప సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి చిత్రపటానికి డైరెక్టర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పాఠశాలకు సెల్ ఫోన్ తీసుకు రావద్దని మందలించిన ప్రిన్సిపాల్ పై విద్యార్థులు కక్ష పెట్టుకుని హత్య చేయడం దారుణమన్నారు. మత్తు పదార్థాలు, జల్సాలకు బానిసైన విద్యార్థులు ప్రిన్సిపాల్ ను హత్య చేయడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

### ప్రిన్సిపల్స్ రూపారెడ్డి హత్యపై భగ్గుమన్న ట్రస్మా..

**మందమర్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

మందమర్రి మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) నల్గొండ జిల్లాలో నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉపాధ్యాయులపై విద్యార్థులు దాడులకు పాల్పడటం ఆందోళనకర పరిణామమని పేర్కొంది. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం సాయంత్రం 6 గంటలకు మందమర్రి మార్కెట్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నట్లు ట్రస్మా నాయకులు తెలిపారు. రాష్ట్ర, జిల్లా సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే పాఠశాలల బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ట్రస్మా మండల అధ్యక్షుడు పెద్దపెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ డ్రగ్స్ సంస్కృతి, చిన్నారులకు అందుబాటులోకి వస్తున్న సెల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, హింసాత్మక కంటెంట్ విద్యార్థులను పెడదోవ పట్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల గౌరవాధ్యక్షుడు పోల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రూపారెడ్డి హత్య ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందన్నారు. పాఠశాలల్లో క్రమశిక్షణ అమలు చేసే విషయంలో ఉపాధ్యాయులకు తగిన రక్షణ, స్వేచ్ఛ కల్పించాలని కోరారు. హత్య కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకుని చట్టప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొవ్వొత్తుల ర్యాలీలో ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్మా నాయకులు పిలుపునిచ్చారు.



## కాగజ్‌నగర్ దహెగాం ప్రధాన రహదారి కోసం నిరసన

### - దహెగాం మండల బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా

**దహెగాం, ఆగష్టు 20, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ దహెగాం ప్రధాన రహదారి కాంట్రాక్టర్ నిరక్ష్యంతో కొత్మీర్ నుండి పెసరగుంట వరకు ప్రధాన రహదారి బురదమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని దహెగాం మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు.... సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారి ఆదేశాల మేరకు నిరసన నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.కాగజ్ నగర్‌దహెగాం వరకు వందలాది వాహనాలు వెళ్తాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని వారు పేర్కొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారి హయాంలోనే 2023 వ సంవత్సరంలో కొత్మీర్ నుండి దహెగాం వరకు డబుల్ రోడ్డు మా మంజూరు అయింది.కానీ ఎలక్షన్ కోడ్ రావడంతో ఆగిపోయింది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టించుకోవడం లేదని ప్రస్తుత ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ నిరక్ష్యం చేస్తున్నా కాంట్రాక్టర్ తో చేపించే అంత లేదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిచారు.గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే బట్టుపల్లి అందవెల్లి మధ్య రోడ్డు బురద మాయం కావడంతో అప్పుడు వరి నాట్లు వేశావు ఇప్పుడు నీకు కొత్మీర్ నుండి దహెగాం వరకు బురద కనబడత లేదా అని బి అర్ ఎస్ శ్రేణులు ప్రశ్నించారు.ఇప్పటికైనా మాజీ కోనేరు కోనప్ప గారు ఏం చేసిండు అనే ముందు ఆయన చేసిన పనులు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు.ఇప్పటికైనా రహదారి పనులను వారం రోజుల్లో ప్రజలకు ఇబ్బంది కాకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంభగౌని సులోచన సంతోష్ గౌడ్ గారు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

### - పెండింగ్ డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలి
### - కేజీబీవీల్లో అవసరమైన పోస్టులు మంజూరు చేయాలి

**రెబ్బెన, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

పీఆర్‌టీయూ టీఎస్ రెబ్బెన మండల శాఖ సర్వసభ్య సమావేశం స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో మండల అధ్యక్షుడు బత్తుల సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పీఆర్‌టీయూ టీఎస్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సునర్కర్ అనిల్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు యు.ఎన్. చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయడంతో పాటు పీఆర్సీని వెంటనే ప్రకటించాలని కోరారు. కేజీబీవీల్లో అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అవసరమైన పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నూతన కార్యవర్గం ఎన్నిసమావేశంలో పీఆర్‌టీయూ టీఎస్ రెబ్బెన మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాజుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల సదానందం, అసోసియేట్ అధ్యక్షుడిగా వేమునూరి భాస్కర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా హిమబిందు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా చల్లూరు రాజన్న, మార సాయి కృష్ణ, మహిళా ఉపాధ్యక్షులుగా పెన్నెపు ప్రశాంతి, జాదవ్ ప్రతిభ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా పెద్ది సంపత్, కె. భాస్కర్, మహిళా కార్యదర్శులుగా డి. గురువంత, జి. వనిత ఎన్నికయ్యారు.సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా బి. శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సూరినేని ప్రసాద్, అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఖాదర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు రెబ్బెన మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వికలాంగుల అభివృద్ధికి చేయూతనిస్తున్న చైర్మన్ ముత్తినేని వీర

### - స్పందన దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి సాక్ పెళ్లి సురేందర్ కొనియాడారు

**సారంగాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

తెలంగాణలో వికలాంగుల సంక్షేమానికి కొత్త దిశానిర్దేశం చేస్తూ, వారి అభివృద్ధి కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మల్ జిల్లా స్పందన దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి సాక్ పెళ్లి సురేందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ముత్తినేని వీరయ్య కృషి అభినందనీయమన్నారు. దివ్యాంగులకు మేలు చేకూర్చే జీఓ విడుదల కోసం ఆయన చేసిన నిరంతర ప్రయత్నం, అధికారులతో సాగించిన సమన్వయం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండేళ్లలో జీఓ వచ్చేలా చూశారని కొనియాడారు. పదవుల కోసం కాకుండా వికలాంగుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే నిజమైన నాయకుడిగా ముత్తినేని వీరయ్య నిలిచారని స్పష్టం చేశారు.



## డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

### పనులను ప్రారంభించిన వ్యాపారవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి

**సారంగాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నిర్మించనున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతుగా ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మురళీధర్ రెడ్డిని స్థానిక సర్పంచ్ కూనేరు భూమన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరయ్య, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు దోడ నర్సయ్య, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చైతన్య, కారోబార్, స్థానికులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం, నాణ్యమైన విద్య గ్రామ భవిష్యత్తుకు పునాది

### పారుపల్లి సర్పంచ్ తోగరు శ్రీనివాస్

**కోటపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ తోగరు శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన నేరుగా పరిశీలించి, అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉచిత షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ, బాగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, నాణ్యమైన విద్య, సురక్షితమైన వాతావరణం కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పిల్లల చిరునవ్వులే తమకు ప్రేరణ అని, వారి విజయమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్‌లో గల వేలాల ఇసుక రీచ్‌ని తహసిల్దార్ వనజ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించేందుకు ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్‌సైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 163 జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**జన్నారం, ఆగస్టు 20, ప్రభాతవార్త**

జన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను గురువారం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం మృతి చెందిన మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాధర్ తల్లి,అలాగే యాదగిరి నరసింగ రావు కుటుంబాన్ని, కలమడుగు గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన నీరెడ్డి ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందు నాయక్, మేకల మాణిక్యం,గుర్రం మోహన్ రెడ్డి, బొంతల మల్లేష్, దాముక కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినచర్యలు: ఎస్సై మేకల ప్రశాంత్

### - ముక్కిడి పోచమ్మ ఆలయ పరిసరాల్లో డ్రోన్ నిఘా

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీసీసీ నస్పూర్ ఎస్సై మేకల ప్రశాంత్ హెచ్చరించారు. సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముక్కిడి పోచమ్మ ఆలయ సమీపంలో గురువారం సాయంత్రం పోలీసులు డ్రోన్ కెమెరాల సాయంతో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్ ఆధ్వర్యంలో, సీసీసీ నస్పూర్ ఎస్సై మేకల ప్రశాంత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది. డ్రోన్ ఆపరేటర్ల సహాయంతో ముక్కిడి పోచమ్మ గుడి పరిసర ప్రాంతాలు, జాతీయ రహదారి వెంబడి ఉన్న ఖాళీ స్థలాలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసమే ఆధునిక సాంకేతికతతో డ్రోన్ నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తాండూర్ పీహెచ్సీలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



నివాళులర్పిస్తున్న మేయర్ ధర్ని మధుకర్

**తాండూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

తాండూర్ మండలంలో గురువారం భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి డాక్టర్ ఝాన్సీ రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. పీహెచ్సీ ఆవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, సర్పంచులు ముడిమాడుగుల సురేష్, సార్ల తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ మసాడి తిరుపతి, ఉప సర్పంచులు సత్యనారాయణ, నల్లుల మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాత నాగరాజు, నాయకులు ఎండీ ఈసా, అరుణ్, శ్రీకాంత్, శ్రీనివాస్, నియాజ్, ప్రశాంత్, రాజేశం నరేందర్, ప్రసాద్, హరీష్, పాల్గొన్నారు.

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. దేశంలో సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది పలికి, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, టీపీసీసీ సభ్యుడు, నస్పూర్ పట్టణ ఇంఛార్జి నూకల రమేష్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

**లక్షెట్టిపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15వ తేదీన దిశ సమావేశం

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**




నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం 10:30 గంటలకు దిశ త్రైమాసిక సమావేశం నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీ రూపంలో ఈ నెల 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## గురువులను హతమార్చే స్థాయికి విద్యార్థులు దిగజారడం సమాజానికి తీరని మచ్చ

### - ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

### - ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్

**నస్పూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త**

విద్యాబుద్ధులు నేర్పిన గురువులను హతమార్చే స్థాయికి విద్యార్థులు దిగజారడం యావత్ సమాజానికి తీరని మచ్చ అని మంచిర్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించే ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు జిల్లా ట్రస్మా సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలో పెరుగుతున్న డ్రగ్స్ సంస్కృతి, సెల్‌ఫోన్లు, హింసాత్మక కంటెంట్ విద్యార్థులను పెడదోవ పట్టిస్తున్నాయని ట్రస్మా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రూపారెడ్డి హత్య కేసు నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు పూర్తి రక్షణతో పాటు క్రమశిక్షణ అమలులో తగిన హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలు ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ట్రస్మా నస్పూర్ మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ, రూపారెడ్డి హత్య ఘటన రాష్ట్రాన్ని తీవ్రంగా కలచివేసిందన్నారు. తల్లిదండ్రుల అతి గారాబం, క్రమశిక్షణ లోపం విద్యార్థులను బాధ్యతారాహిత్యానికి గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా ట్రెజరర్ దండ రామకృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రేగల్ల ఉపేందర్, నస్పూర్ మండల గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, శ్రీనివాస్, సెక్రటరీ ఉట్ల సత్యనారాయణ, ట్రెజరర్ అంబాల రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అమన్ ప్రసాద్, లిటిల్ రైడర్స్ హెచ్‌ఎం స్రవంతి, రేడియంట్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాల పెంపునకు సమన్వయంతో పనిచేయాలి

**- మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్**

**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



విద్యార్థుల అభ్యసన స్థాయిలను మెరుగుపరచడంతో పాటు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్ సూచించారు. కాగజ్‌నగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో భట్టపల్లి, రాస్పల్లి, జీహెచ్‌ఎస్ (ఓల్డ్) సముదాయ పాఠశాలల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యసన స్థాయిలు, ప్రాథమిక అక్షరాస్యత-సంఖ్యా పరిజ్ఞాన మౌలిక స్థాయి అంచనా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత బోధన, విద్యా కార్యక్రమాల్లో ఉపాధ్యాయుల భాగస్వామ్యం, పాఠశాలల పర్యవేక్షణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశానికి మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్, సహాయ మండల అధికారి యు. శ్రీనివాస్, జిల్లా స్థాయి అధికారి కె. మధుకర్, సముదాయ పర్యవేక్షణ అధికారి కె. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సముదాయ పర్యవేక్షణ అధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశస్త్ కార్యక్రమం ప్రాధాన్యత, దాని అమలు విధానంతో పాటు ఎస్‌హెచ్‌వీఆర్‌లో ఉపాధ్యాయులు పాల్గొనాల్సిన విధానాన్ని వివరించారు. జిల్లా స్థాయి అధికారి కె. మధుకర్ కృత్రిమ మేధస్సు ఆధారిత ఏఎక్స్ఎల్ బోధనా విధానం గురించి వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల అభ్యసనాన్ని ఆసక్తికరంగా, ప్రభావవంతంగా మార్చాలని సూచించారు. సహాయ మండల అధికారి యు. శ్రీనివాస్ పాఠశాల సందర్శన బృందం పాటించాల్సిన మార్గదర్శకాలపై ప్రత్యేకంగా చర్చించారు. పాఠశాలల పర్యవేక్షణ సమయంలో పాటించాల్సిన విధానాలు, అవసరమైన రికార్డుల నిర్వహణ, పాఠశాల స్థాయిలో విద్యా కార్యక్రమాల అమలు, సందర్శన సమయంలో ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాల్సిన అంశాలపై మార్గదర్శకాలు అందించారు. ప్రతి విద్యార్థి నేర్చుకోవాలి.. ఏ విద్యార్థీ వెనుకబడకూడదు అనే లక్ష్యంతో ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) ప్రధానోపాధ్యాయుడు జె. దేవాజీ, రాస్పల్లి సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చె. సత్యనారాయణ, భట్టపల్లి సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ భాయ్ పాల్గొన్నారు. వనరుల వ్యక్తులుగా జ్ఞానేశ్వర్, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**లక్షెట్టిపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేటలో బి.ఎఫ్.ఎస్.ఐ. కోర్సుకి అతిథి అధ్యాపకులుగా డిగ్రీలో బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్ తెలిపారు. ఇందుకోసం దరఖాస్తు చేసే అభ్యర్థులు ఎంకామ్ సబ్జెక్టులో పీజీ పూర్తి చేసి 55 శాతం శాతం మార్కులు పొంది ఉండాలి. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. పిహెచ్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది డిగ్రీలో బోధన అనుభవం ఉన్నవారికి వెయిటేజ్ ఇవ్వబడును. కావున అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ 27 ఆగస్టు 2026 గురువారం సాయంత్రం 4 గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లక్షెట్టిపేట కార్యాలయంలో సమర్పించాలి. నియామకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలకు లోబడి ఉంటాయని ప్రిన్సిపాల్ డాక్టర్ మహాత్మా సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నాగేష్ కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత

**వేమనపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

ట్రాక్టర్ ప్రమాదంలో కాలు కోల్పోయిన గొర్లపల్లి గ్రామానికి చెందిన నాగేష్ కుటుంబానికి మండల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. గొర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న నెండుగురి మల్లక్క కుమారుడైన నాగేష్ పరిస్థితిని ప్రధానోపాధ్యాయురాలు వనజ ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఉపాధ్యాయులు రూ.30 వేల ఆర్థిక సాయం అందించగా, వనజ బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపద సమయంలో చేయూతనిచ్చిన ఉపాధ్యాయులకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ విద్యాలయానికి స్థల పరిశీలన

**పెంచికల్ పేట్, ఆగస్ట్ 20, ప్రభాతవార్త :**



మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్కు అనువైన స్థలం ఎంపికపై ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రత్యేక దృష్టిసరించారు. గురువారం అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రహదారి సౌకర్యం, విద్యార్థులకు అనుకూలత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో స్కూల్ నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథకు 30 గజాల స్థలం విరాళం

**- కాలనీ ప్రజల నీటి అవసరాన్ని గుర్తించి స్థలం అందజేత**

**- సొసైటీ సభ్యుల సేవాభావానికి అభినందనలు**

**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

కాలనీ ప్రజల తాగునీటి అవసరాన్ని గుర్తించి మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిర్మాణానికి ఎన్జీవోస్ కాలనీ హౌసింగ్ సొసైటీకి చెందిన సుమారు 30 గజాల స్థలాన్ని విరాళంగా అందజేశారు. కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విలువైన స్థలాన్ని ప్రజల అవసరానికి వినియోగించేందుకు సొసైటీ ముందుకు రావడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు సొసైటీ సభ్యులు అంగీకరించడంతో గురువారం సొసైటీ సభ్యులు మిషన్ భగీరథ ఏఈకి సభ్యుల సంతకాలతో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (ఎన్ఓసీ) రాతపూర్వకంగా అందజేశారు. దీంతో ట్యాంక్ నిర్మాణానికి ఉన్న స్థల సమస్య పరిష్కారమైందని, త్వరలో పనులు ముందుకు సాగే అవకాశం ఉందని కాలనీవాసులు తెలిపారు. ఎన్జీవోస్ కాలనీ హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బాలాజీరావు, ట్రెజరర్ దామోదర్‌రావు, అధ్యక్షుడు వామన్‌రావుతో పాటు ఇతర సొసైటీ సభ్యులు కాలనీ ప్రజల నీటి అవసరాన్ని గుర్తించి విలువైన స్థలాన్ని ఉదారంగా విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ప్రజల అవసరాల కోసం సొసైటీ తీసుకున్న ఈ నిర్ణయంపై కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మిషన్ భగీరథ నీటి ట్యాంక్ నిర్మాణం పూర్తయితే ఎన్జీవోస్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని, కాలనీవాసులకు పుష్కలంగా, నిరంతరాయంగా మంచినీటి సరఫరా జరిగే అవకాశం ఉందని తెలిపారు. వేసవితో పాటు ఇతర సమయాల్లోనూ నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కాలనీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విలువైన స్థలాన్ని విరాళంగా అందించిన సొసైటీ అధ్యక్షుడు వామన్‌రావు, ప్రధాన కార్యదర్శి బాలాజీరావు, ట్రెజరర్ దామోదర్‌రావు, ఇతర సభ్యులకు ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాన్ని తీర్చేందుకు వారు చేసిన సేవను కాలనీవాసులు అభినందించారు.

## నిర్మల్‌లో ఈ నెల 22న జాబ్ మేళా

**- రిలయన్స్ జియోలో నెట్‌వర్క్ ఇంజనీర్ పోస్టుల భర్తీ**

**- జిల్లా ఉపాధి అధికారి జె. విజయలక్ష్మి**

**నిర్మల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

నిర్మల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 22 శనివారం రోజున ప్రైవేటు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జె. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియోలో నెట్‌వర్క్ డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 10 ఖాళీలు ఉన్నాయని, ఎంపికైన వారు తెలంగాణలోని వివిధ జిల్లా కేంద్రాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇసిఇ, ఇఇఇ విభాగాల్లో డిప్లొమా పూర్తి చేసిన 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల ఫ్రెషర్స్ అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.12,000 నుంచి రూ.25,000 వరకు వేతనం అందుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలతో శనివారం ఉదయం 11 గంటలకు నిర్మల్ డిగ్రీ కళాశాలలోని సెమినార్ హాల్‌కు హాజరు కావాలని సూచించారు.

## ఎఫ్‌పీఓలో చేరండి..

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోండి

**- పీఏసీఎస్ సీఈవో భుక్య రాజు నాయక్**

**వేమనపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**



రైతుల సాగు ఖర్చులు తగ్గించి, పంటలకు మెరుగైన ధరలు లభించేలా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీఓ) దోహదపడుతుందని పీఏసీఎస్ సీఈవో భుక్య రాజు నాయక్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మండలంలో ఏర్పాటు చేసిన ఎఫ్‌పీఓలో ఈ నెల 25లోగా రైతులు సభ్యులుగా చేరాలని సూచించారు. ఎఫ్‌పీఓ ద్వారా సభ్యులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను తక్కువ ధరకు అందించడంతో పాటు రైతులు పండించిన పంటలను సమష్టిగా మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీంతో పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సభ్యత్వం పొందేందుకు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ ప్రతులను సమర్పించి రూ.2,000 వాటా ధనం చెల్లించాలని తెలిపారు. ప్రతి వాటాదారుడికి కేంద్ర ప్రభుత్వం అదనంగా రూ.2,000 వాటా సొమ్మును అందజేస్తుందని వివరించారు. రైతులు ఎఫ్‌పీఓ ద్వారా కలిగే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని రాజు నాయక్ కోరారు. మరిన్ని వివరాలకు వేమనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈవోను సంప్రదించాలని సూచించారు.

## జనగణన ప్రతుల దహనం

**ఓబీసీ కాలాన్ని చేర్చకపోవడంపై బీసీ సంఘాల భగ్గుమన్న నిరసన**

**మంచిర్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

జనగణనలో ఓబీసీ కులగణనకు ప్రత్యేక కాలమ్ చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జనగణన ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ మాట తప్పి బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. జనగణన తొలి దశలోనే ఓబీసీ కుటుంబాల వివరాలను నమోదు చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోలేదని, కులగణనను రెండో దశకు పరిమితం చేయడం సరికాదన్నారు. బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ఓబీసీల పట్ల వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బీసీల ఆకాంక్షను గుర్తించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఉధృతంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేష్ వర్మ, మంచర్ల సదానందం, కర్రె లచ్చన్న, మహమ్మద్ లతీఫ్, సురేందర్ చారి, చంద్రగిరి చంద్రమౌళి, పెద్దల చంద్రకాంత్, అంకం సతీష్, వడాల శివతేజ, ఆరందుల రాజేశం, బూర రవీందర్, బొంగోని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

